రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

కుంటాల, ఏప్రిల్, 16 : కుభీర్‌కు చెందిన బొప్పు రవి సోమవారం రాత్రి కుంటాల నుంచి భైంసాకు వెళ్తున్న క్రమంలో అందకూర్ గ్రామ సమీపంలో బైకు అదుపుతప్పి కల్వర్టు కిందపడడంతో మృతి చెందాడు. బొప్పు రవి భైంసాలో జనరల్ స్టోర్ షాపు నడుపుతూ జీవనం సాగిస్తు న్నాడు. అతనికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రజనీకాంత్ తెలిపారు.

యువకుడు అదృశ్యం

చవాన్ నవీన్

లక్ష్మణచాంద(మామడ), ఏప్రిల్ 16: కిష న్‌రావు పేటకు చెందిన చవాన్ నవీన్(20) అదృశ్యమైనట్లు ఎస్ఐ సందీప్ తెలిపారు. మామడ మండలం కిషన్‌రావు పేట గ్రామం చెరువు ముందుతండాకు చెందిన చవాన్ నవీన్ అనే యువకుడు ఈ నెల 14వ తేదీ మధ్యాహ్నం నుంచి కనడడం లేదు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

దిలావర్‌పూర్, ఏప్రిల్ 16 : సిర్గాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు, పంచాయతీ అధికారులతో కలిసి మండల వ్యవసాయాధికారి స్రవంతి ప్రారంభించారు. కార్యక్రమంలో రైతులు సంజీవ్‌రెడ్డి గ్రామస్థులు పాల్గొన్నారు.

ఖానాపూర్ టౌన్, ఏప్రిల్ 16: ఖానాపూర్ మార్కెట్ యార్డులో ప్రాథ మిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఏవో అసం రవి ప్రారంభించారు. కార్యక్రమంలో సీఈవో భూమి ఆశన్న, ఏఎంసీ కార్యదర్శి సయ్యద్ అజమ్ అలీ, ఏఈవోలు రాకేశ్, సాయికృప పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత

ఇంద్రవెల్లి, ఏప్రిల్16 : గంజాయి కొనుగోలుతోపాటు సరఫరా చేస్తున్న నలుగురిని రిమాండ్‌కు తరలించినట్లు ఉట్నూర్ డీఎస్పీ నాగేందర్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం రాత్రి ఇంద్రవెల్లి పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉట్నూర్ డీఎస్పీ నాగేందర్ గౌడ్ మాట్లా డుతూ. జగిత్యాల జిల్లా భీర్‌పూర్ మండలం మంగేలా గ్రామానికి చెందిన పడిగేల వెంకటేశ్, ధర్మపురి గ్రామానికి చెందిన షేక్ జావిద్, మండలంలోని మెండపల్లి గ్రామానికి చెందిన కనక సోనేరావ్, ముత్నూర్ గ్రామానికి చెందిన జైవంత్, తోయగూడ గ్రామానికి చెందిన జుగ్నాక్ భీంరావ్ వద్ద 350గ్రాముల గంజాయిని పట్టుకున్నారు. ఇంద్ర వెల్లి మండలంలోని మెండపల్లి గ్రామానికి చెందిన కనక సోనేరావ్, ముత్నూర్‌కు చెందిన సిర్‌సట్ జైవంత్ వద్ద కొనుగోలు చేసినట్లు తెలి పారు. దీంతో నలుగురిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉట్నూర్ సీఐ మొగిలి, ఎస్ఐ డి సునీల్, ఏఎ స్ఐలు లక్ష్మణ్, భీంరావ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి

ఉట్నూర్, ఏప్రిల్ 16 : పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఉట్నూర్ సీఐ మొగిళి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని వినాయక్ చౌక్‌లో రాములోరి కల్యాణం కోసం తరలించేందుకు ఏర్పాటు చేసిన పచ్చని పొరక బండ్ల శోభాయాత్రను ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నిర్మల్‌అర్బన్ : సమావేశానికి బయలుదేరుతున్న బీఆర్ఎస్ నాయకులు

భైంసా: ఆదిలాబాద్‌కు తరలిన వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆదిలాబాద్‌కు తరలిన బీఆర్ఎస్ నాయకులు

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 16 : ఆదిలాబాద్‌లోని గాయత్రి గార్డెన్‌లో మంగళవారం నిర్వహించిన పార్ల మెంటరీ బూత్ స్థాయి సమావేశానికి నిర్మల్ నియోజ కవర్గంలోని పలు మండలాలు, పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక వాహనాల్లో బయలు దేరి వెళ్లారు. వెళ్లిన వారిలో డీసీసీబీ మాజీ చైర్మన్ రాంకిషన్ రెడ్డి, నిర్మల్ టౌన్ అధ్యక్షుడు మారుగోండ రాము, టీఎల్ఎన్ చారి ఉన్నారు.

కుంటాల, ఏప్రిల్ 16 : కుంటాల మండలం నుంచి పార్టీ కన్వీనర్ పడకంటి దత్తు, సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడు పెంటవార్ దశరథ్ ఆధ్వ ర్యంలో ఆయా గ్రామాల నుంచి బీఆర్ఎస్ కార్యక ర్తలు ఆదిలాబాద్‌లోని కేటీఆర్ సమావేశానికి వెళ్లారు.

ఖానాపూర్, ఏప్రిల్ 16: ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్‌నాయక్ ఆధ్వర్యంలో నాయ కులు, అభిమానులు ప్రత్యేక వాహనాల్లో వెళ్లారు. వెళ్లిన వారిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజగం గన్న, నాయకులు శ్రావన్, సంతోష్, పెద్ది మల్లేశ్, రామిడి మహేశ్, నరేందర్‌రెడ్డి, దివాకర్, పలు గ్రామాల అధ్యక్షులు, పార్టీ శ్రేణులు ఉన్నారు.

ఖానాపూర్: నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

భైంసా, ఏప్రిల్ 16 : భైంసా పట్టణం నుంచి నాయకులు ఆదిలాబాద్‌కు తరలివెళ్లారు. ఇక్కడ నాయకులు సుంక్లి సురేశ్, నంగి రాజేశ్, రావుల పోశెట్టి, హైమద్, తదితరులు ఉన్నారు.

కుభీర్, ఏప్రిల్ 16 : మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల నుంచి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎన్నిల అనిల్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు మంగళవారం ఆదిలాబాద్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎన్నికల సభకు వెళ్లారు. మండల సీనియర్ నాయకులు, కుభీర్ సహకార సంఘం చైర్మన్ రేకుల గంగాచరణ్, వైస్ చైర్మన్ మెంచు రమేశ్, వైస్ ఎంపీపీ మొహియొద్దీన్, మాజీ సర్పంచ్ బాబు, డాక్టర్ గంధం పోశెట్టి, లక్ష్మణ్‌తో పాటు పలువురు నాయకులు కేటీఆర్‌ను కలిశారు. పార్టీ శ్రేణులు ధైర్యంగా ఉండి పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలని సూచించినట్లు కేటీఆర్ తెలిపారు. నియోజకవర్గ నాయకులు కొ్రెవార్, విలాస్ గాదేవార్, రమాదేవి తదితరులు ఉన్నారు.

తాంసి: ఎమ్మెల్యేతో కలిసి బయలుదేరిన నాయకులు

తాంసి, ఏప్రిల్ 16 : ఆదిలాబాద్‌లోని గాయత్రి గార్డెన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిర్వ హించిన సమావేశానికి మండలానికి చెందిన బీఆర్ ఎస్ శ్రేణులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా బీఆర్ ఎస్ మాజీ మండల కన్వీనర్ కృష్ణ రత్న ప్రకాశ్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నాగిరెడ్డి, రాజశేఖర్, లింగం, నరేందర్, ముత్తన్న పాల్గొన్నారు.

భీంపూర్, ఏప్రిల్16 : భీంపూర్ మండలంనుంచి వందలాదిమంది నాయకులు,కార్యకర్తలు ఆదిలాబా ద్‌కు తరలివెళ్లారు. జడ్పీటీసీ కుమ్ర సుధాకర్, ఎంపీపీ రత్నప్రభ, వైస్ ఎంపీపీ గడ్డం లస్మన్న , బీఆర్ఎస్ మండల కన్వీనర్ మేకల నాగయ్య సహా నాయకులు నరేందర్‌యాదవ్, ముకుంద సంతోష్, అనిల్, కల్చా ప్‌యాదవ్, మాజీ సర్పంచ్‌లు ఉన్నారు.

కుంటాల.. కేటీఆర్ సమావేశానికి తరలివెళుతున్న బీఆర్ఎస్ నాయకులు

కుభీర్ : ఆదిలాబాద్‌లో కేటీఆర్‌తో బీఆర్ఎస్ నాయకులు

మా పాలనలో ముక్రా(కే)
గ్రామాభివృద్ధికి ముఖచిత్రం

- మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ఇచ్చోడ: కేటీఆర్‌కు స్వాగతం పలుకుతున్న ముక్రా(కే) గ్రామస్తులు, బీఆర్ఎస్ నాయకులు

ఇచ్చోడ, ఏప్రిల్ 16 : రాష్ట్రంలో మా పాల నలో ముక్రా(కే) గ్రామాభివృద్ధికి ముఖచిత్ర మని మాజీమంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్ అన్నారు. మంగళవారం ముక్రా(కే) గ్రామానికి వచ్చిన కేటీఆర్‌కు గ్రామస్తులు, బీఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. కేటీఆర్‌ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో దేశంలోనే ఆదర్శంగా తయారైందన్నారు. కేంద్ర ప్రభుత్వం అవా ర్డులు ప్రకటిస్తే ముక్రా(కే) గ్రామం పేరు లేనిది అవార్డు లేవని, అంతలా గ్రామాభి వృద్ధి చెందిందన్నారు. కార్యక్రమంలో బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్, మాజీ సర్పంచ్ గాడ్గె మీనాక్షి సుభాష్, నాయకులు భూక్యా జాన్సన్ నాయక్, పాండురంగ్, ఎంపీటీసీ గాడ్గె సుభాష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

కేటీఆర్‌కు ఘన స్వాగతం

నేరడిగొండ, ఏప్రిల్ 16 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్‌కు నేరడిగొండలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఆదిలాబాద్‌లో నిర్వహించే పార్లమెంట్ బూత్ కమిటీ కార్యకర్తల సమావేశానికి వెళ్తున్న క్రమంలో రోల్‌మామడ టోల్‌ప్లాజా వద్ద పార్టీ శ్రేణులు హాజరై స్వాగతం పలికారు. అనంతరం శాలువా కప్పి గజమాలతో సన్మానించారు. పార్టీ కార్యక్రమానికి వాహనాలు భారీ ర్యాలీగా తరలివెళ్లాయి. అనంతరం మండలకేంద్రానికి చేరుకున్న కేటీఆర్ పార్టీ ప్రముఖులతో సమీక్షించారు. కార్యక్రమంలో నిర్మల్ జడ్పీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, సీనియర్ నాయకులు రాంకిషన్ రెడ్డి, ఖానాపూర్ నియోజకవర్గ నాయకులు జాన్సన్ నాయక్, బోథ్, నేరడిగొండ, ఇచ్చోడ ఎంపీపీ తుల శ్రీనివాస్, రాథోడ్ సజన్, ప్రీతమ్‌రెడ్డి, భీంపూర్ జడ్పీటీసీ సుధాకర్, వివిధ మండలాల కన్వీనర్లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోల్‌మామడ టోల్‌ప్లాజా వద్ద స్వాగతం పలుకుతున్న పార్టీ శ్రేణులు

అంబేద్కర్ జయంత్యుత్సవాలు

కుంటాల, ఏప్రిల్ 16: విట్టాపూర్ గ్రామంలో అంబేద్కర్ జయంత్యుత్సవాల సందర్భంగా జెండాను ఎగురవేసి శోభా యాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు రమేశ్, సుదర్శన్ రెడ్డి, రిటైర్డ్ టీచర్ అడెల్లు, అంబేద్కర్ సంఘం నాయ కులు లక్ష్మణ్, గంగన్న, అమృత్, సాయి నాథ్, రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేరస్తులకు శిక్ష పడేవిధంగా పరిశోధన నిర్వహించాలి

ఎదులాపురం, ఏప్రిల్16 : నేరస్తులకు శిక్ష పడేవిధంగా పరిశోధన నిర్వహించాలని ఎస్పీ గౌష్ ఆలం అన్నారు. మంగళవారం ఎస్పీ కార్యాలయం నుంచి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ గౌష్ ఆలం మాట్లాడుతూ జిల్లాలో ఎటువంటి మత్తు పదార్థాలు లేకుండా సమ ష్టిగా కృషి చేసి నేరస్తులకు శిక్ష పడే విధంగా చూడాలన్నారు. ప్రజలు మత్తు పదార్థాలను సేవించడం వల్ల నేరాలు చేయుటకు ఆస్కారం ఉందన్నారు. గంజాయి కల్తీకల్లు తదితర మత్తు పదర్థాలను సేవించడం వల్ల జీవితాలు నాశనం అవుతాయని విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. ఈ వీడియోకా న్ఫరెన్స్‌లో డీసీఆర్బీ డీఎస్పీ కె.సురేందర్ రెడ్డి, సీఐ ప్రసాద్, సిబ్బంది ఉన్నారు.

CHANGE OF NAME

By this deed I, the under Signed **PRAVEEN KUMAR S/o. PRAKASH** R/o. H.No.2-3-101, Marwadigally, Bhainsa (Vg), R/m Bhainsa, Dist. Nirmal, 504106 T.S. have changed my name to **MHAISEKAR PRAVEEN KUMAR S/o. PRAKASH RAO** for all future purpose.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 16 : కాంగ్రెస్ పార్టీ నాయకుడు అర్జుమన్ అలీ నానమ్మ ఇటీవల మృతి చెందింది. బాధిత కుటుంబ సభ్యులను మంగళవారం మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట స్థానిక కౌన్సిలర్ తౌహిద్ ఉద్దీన్, ఇమ్రాన్ ఉల్లా, మాజీ కోఆప్షన్ సభ్యుడు బషీర్ ఖాన్, అల్లోల మురళీధర్ రెడ్డి, నారాయణ రెడ్డి ఉన్నారు.

సమ్మర్ స్పోర్ట్స్ పోస్టర్ ఆవిష్కరణ

ఎదులాపురం, ఏప్రిల్ 16: సమ్మర్ స్పోర్ట్స్, క్యాంప్ 2024 పోస్టర్‌ను మంగళ వారం ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా ఆవి ష్కరించారు. అలాగే శాంతినగర్‌లో ఏర్పాటు చేసిన ఈవీఎం గోదాంను నియో జకవర్గాల వారీగా తరలింపు కార్యక్రమాన్ని పరిశీలించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, జిల్లా అధికారులు డీవైఎస్‌వో వెంకటేశ్వర్లు, డీఈవో ప్రణీత, డీపీఆర్వో తిరుమల తదితరులు ఉన్నారు.

ఎన్నికల విధులు పారదర్శకంగా నిర్వహించాలి

నిర్మల్ టౌన్, ఏప్రిల్ 16 : పార్లమెంట్ ఎన్నికల విధులు పారదర్శకంగా నిర్వహిం చాలని మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఎన్నికల సిబ్బందికి నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాజ కీయ పార్టీల ప్రచారం కోడ్ ఉల్లంఘన ప్రలో భాలు, ఎన్నికల నిబంధనలు, తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్య పనులపై నిర్లక్ష్యం చేయద్దు

బజార్‌హత్నూర్, ఏప్రిల్ 16 : పారిశుధ్య పనులపై నిర్లక్ష్యం చేయవద్దని జిల్లా పంచా యతీశాఖ అధికారి(డీపీవో)శ్రీలత అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని పంచా యతీ కార్యాలయంను ఆమె సందర్శిం చారు. పలు రికార్డులను, పారిశుధ్య పను లను ఆమె పరిశీలించారు. ఆమె వెంట ఎంపీవో అతుల్‌కుమార్, పంచాయతీ కార్యాదర్శి సునీల్‌రెడ్డి ఉన్నారు.

బోథ్ ఏఎంసీ చైర్మన్‌కు సన్మానం

బోథ్, ఏప్రిల్ 16 : బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన గంగారెడ్డిని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అధికారులు సన్మానించారు. మార్కెట్ యార్డులో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో కొను గోలు చేస్తున్న జొన్నలకు సంబంధించిన రైతుల చెక్కులు టీజీబీ ద్వారా చెల్లించేలా ఏర్పాట్లు చేయించాలని కోరారు. కార్యక్ర మంలో మేనేజర్ ప్రహ్లాద్, ఫీల్డ్ ఆఫీసర్ సమంత్, తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీలో ఆగని ఆత్మహత్యలు

- ఐదు నెలల కాలంలో ముగ్గురు మృత్యువాత
- తాజా ఘటనపై కలెక్టర్, ఎస్పీ సీరియస్

బాసర ట్రిపుల్ ఐటీ

RAJIV GANDHI UNIVERSITY OF KNOWLEDGE TECHNOLOGIES BASAR

Detailed notification for filling up of Women Caretaker position on temporary basis

Position	Essential Qualification	Remuneration per month (Consolidated pay)
Women Caretaker to Girls Hostels	Graduation minimum	Rs. 15,000-00

2. General Instructions to the candidates:

ఉమెన్‌కేర్ టేకర్ కోసం ట్రిపుల్ ఐటీ విడుదల చేసిన నోటిఫికేషన్

అరవింద్(ఫైల్)

ప్రవీణ్‌కుమార్(ఫైల్)

శిరీష(ఫైల్)

బాసర ట్రిపుల్ ఐటీలో ఆత్మ హత్యల పరంపర కొనసాగుతున్నది. ఐదు నెలల కాలంలో ముగ్గురు మృతిచెందడం కలకలం రేపుతున్నది. గత నవంబర్‌లో ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న నాగర్‌కర్నూల్‌కు చెందిన ప్రవీణ్‌కుమార్ హాస్టల్ గదిలో ఉరివేసుకుని ఆత్మ హత్య చేసుకున్నాడు. ఫిబ్రవరిలో సంగారెడ్డి జిల్లాకు చెందిన పీయూసీ మొదటి సంవత్సరం విద్యార్థి శిరీష హాస్టల్ గదిలో ఉరి వేసుకుని చనిపోయింది. తాజాగా మంగళవారం అరవింద్ హాస్టల్ గదిలోనే ఉరి వేసుకుని మృతిచెందాడు. దీంతో విద్యార్థులతోపాటు తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

బాసర, ఏప్రిల్ 16 : బాసర ట్రిపుల్ ఐటీలో మంగళవారం పీయూసీ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థి అరవింద్ హాస్టల్ గదిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సిద్ధి పేట జిల్లా తోగుట్ట మండలం బండారుపల్లికి చెందిన అరవింద్ మంగళవారం ఉదయం తో టి విద్యార్థులు తరగతి గదులకు వెళ్లగా అర వింద్ ఒక్కడు గదిలోనే ఉన్నాడు. ఎవరూ లేని సమయంలో హాస్టల్ గదిలో ఉరివేసుకుని ఆ త్మహత్యకు పాల్పడ్డాడు. అనంతరం గదిలోకి వచ్చిన తోటి విద్యార్థులు గమనించి సిబ్బం దికి, అధికారులకు సమాచారం ఇచ్చారు. అ ప్పటికే మృతి చెందడంతో మృతదేహాన్ని నిర్మ ల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనం తరం తల్లిదండ్రులకు సమాచారం అందించా రు. విద్యార్థి వ్యక్తిగత కారణాలతో మృతి చెం దాడని అధికారులు తెలిపారు. ఈఘటన స్థలా న్ని సీఐ మల్లేశ్, ఎస్సై గణేశ్‌లు విచారణ చేప ట్టనున్నారు.

కలెక్టర్, ఎస్పీ సీరియస్

ఉన్నతాధికారుల ఆదేశాలతో కలెక్టర్ ఆశీష్ సం గ్వాన్, ఎస్పీ జనకి షర్మిలలు బాసర ట్రిపుల్ ఐ టీకి వచ్చి ఘటనపై విచారణ చేపట్టారు. విద్యా ర్థి ఆత్మహత్యకు పాల్పడ్డ హాస్టల్ గదిని పరిశీ లించారు. అనంతరం అధికారులు, సిబ్బం దితో సమావేశం ఏర్పాటు చేశారు. విద్యార్థి మృతికి గల కారణాలను తెలుసుకున్నారు. ఈ ఘటనపై అధికారులు, సిబ్బందిపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థి హాస్టల్ గదిలో ఒక్కడే ఉన్నప్పుడు వార్డెన్‌ల పర్యవేక్షణ లేకుంటే ఎలా? విద్యార్థి అటెండెన్స్ తక్కువ ఉన్నప్పుడు ఔట్ పాస్‌లు ఎందుకిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై ఇలాంటి ఘట నలు పునరావృతం కావద్దని, విద్యార్థుల సమ స్యలు పరిష్కరించే విధంగా సిబ్బంది, ఫ్యాకల్టీ వారి యోగక్షేమాల గురించి శ్రద్ధ వహించాలని ఎస్పీ జానకి షర్మిల అన్నట్లు సమాచారం.

ఐదు నెలల్లో ముగ్గురు ఆత్మహత్య

ట్రిపుల్ ఐటీలో వరుస ఆత్మహత్యలు కొనసా గుతున్నాయి. ఐదు నెలల క్రితం నవంబర్‌లో ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం చదువు తున్న నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన ప్రవీణ్ కుమార్ హాస్టల్ గదిలో ఉరివేసుకుని ఆత్మహ త్యకు పాల్పడగా, ఫిబ్రవరిలో సంగారెడ్డి జిల్లాకు చెందిన పీయూసీ మొదటి సంవ త్సరం చదువుతున్న శిరీష హాస్టల్ గదిలో ఉరి వేసుకుని మృతిచెందింది. తాజాగా మంగళ వారం అరవింద్ హాస్టల్ గదిలోని ఉరి వేసు కుని చనిపోవడంతో విద్యార్థులతోపాటు తల్లి దండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పీయూసీ రెండో సంవత్సరం చదువుతున్న అరవింద్ హాజరు శాతం తక్కువ ఉంది. పరీ క్షలకు అనర్హుడు కావడంతో మనస్తాపం చెంది ఆత్మహత్యకు పాల్పడడమే కారణమా?

హాజరు శాతం తక్కువ ఉండడమే కారణమా?

ట్రిపుల్ ఐటీ అధికారులు సోమవారం హాజరు శాతం తక్కువగా ఉన్న దాదాపు 100 మంది విద్యార్థుల జాబితాను హబ్‌లో పొందు పర్చారు. ఆ జాబితాలో అరవింద్ పేరు ఉంది. హాజరు శాతం తక్కువగా ఉన్న విద్యార్థుల తల్లి దండ్రులకు విద్యార్థులను ఇంటికి తీసుకెళ్లాలని అధికారులు సూచించారు. ట్రిపుల్ ఐటీ నిబం ధనలు ప్రకారం 75 శాతం హాజరు ఉంటేనే పరీక్షలు రాయడానికి అర్హులు. హాజరు శాతం అంతకంటే తక్కువ ఉంటే వచ్చే సంవత్సరం పరీక్షలు రాయవచ్చు. ఈ నెల 17 నుంచి పరీ క్షలు ప్రారంభం కానున్నాయి. తాను పరీక్షకు అనర్హుడినని తెలియడంతో మనస్తాపం చెంది ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడి ఉండచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

హాస్టల్‌లో పర్యవేక్షణ కరువు

ట్రిపుల్ ఐటీలో 9 వేల మంది విద్యార్థులు ఉ న్నారు. ఇందులో బాలురు 3,500లకు పైగా ఉండగా, వార్డెన్‌లు మాత్రం 20 మంది మా త్రమే ఉన్నారు. దీంతో పర్యవేక్షణ కరువవుతు న్నది. గత నెల మార్చి 6వ తేదీన 12 మంది ఉమెన్ కేర్ టేకర్స్‌కు నోటిఫికేషన్ విడుదల చేశారు. మార్చి 13న ఇంటర్వ్యూలు నిర్వహిం చారు. అయినప్పటికీ రిక్రూట్‌మెంట్ మాత్రం జరగలేదు. ఇంటర్వ్యూలు జరిపి నెల రోజు లకు పైగా అయిన వారిని ఉద్యోగంలోకి తీసు కోలేదు. దీంతో పర్యవేక్షణ కరువై ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయి.

కానరాని వీసీ వెంకటరమణ

విద్యార్థి మృతి చెందిన విషయం తెలిసిన కూ డా ఇన్‌చార్జి వైస్ చాన్స్‌లర్ వెంకటరమణ ట్రి పుల్‌ఐటీకి రాక పోవడంతో విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. హైదరాబాద్‌లో నే ఉంటూ నెలకు రెండు లేదా మూడు సార్లు నామమాత్రంగా పర్యవేక్షించి వెళ్తున్నారు. ఇంతకు ముందు ఇక్కడున్న డైరెక్టర్ పదవి కాలం ముగియడంతో ట్రిపుల్‌ఐటీలో పర్యవే క్షణ లోపించింది. కలెక్టర్, ఎస్పీ వచ్చినప్పటికీ కూడా ఇన్‌చార్జి వీసీ రాకపోవడం గమనార్హం.

ప్రజల కోసమే పోలీసులు

ఆదిలాబాద్ ఎస్పీ గౌష్ ఆలంకు స్వాగతం పలుకుతున్న గిరిజనులు

ఇచ్చోడ(సిరికొండ), ఏప్రిల్ 16 : ప్రజల భద్రత కోసమే పోలీ సులు నిరంతరం పని చేస్తున్నారని ఆదిలా బాద్ ఎస్పీ గౌష్ ఆలం పేర్కొన్నారు. మంగళ వారం సిరికొండ మండ లంలోని చిమ్మన్‌గుడి గ్రామంలో పోలీసులు మీ కోసం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఎస్పీ పాల్గొన్నారు. గిరిజనులు గుస్సాడీ నృత్యాలు చేస్తూ సంప్రదా యబద్ధంగా ఆయనతోపాటు జిల్లా ఐఎఫ్ఎస్ ప్రశాంత్ బాజీరావ్ పటేల్‌కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. చదువుతోనే ఉన్నత లక్ష్యాన్ని చేరుకుంటామన్నారు. గంజాయి, గుడుంబా, కల్తీ కల్లు తయారు చేస్తే చట్ట పరమైన చర్యలు ఉంటాయన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో వంద శాతం ఓట్లు వేసి ఆదర్శంగా నిలవాలన్నారు. అనంతరం జిల్లా ఐఎఫ్ఎస్ ప్రశాంత్ బాజీరావ్ పటేల్ మాట్లాడుతూ.. సిరికొండ నుంచి వాయిపేట్ వరకు రోడ్డు అనుమతి కేంద్రం నుంచి రావాల్సి ఉందన్నారు. త్రీఫేజ్ విద్యుత్ గ్రామాల వరకు అందేలా కృషి చేస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ డీఎస్పీ నాగేందర్, సీఐ భీమేశ్, ఎస్సైలు నవీన్ గౌడ్, శ్రీకాంత్, ఎఫ్ఆర్‌వో గణేశ్, సెషన్ అధికారులు గిరయ్య పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతకు చర్యలు తీసుకోవాలి

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 16 : పరిసరాల పరిశుభ్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నిర్మల్ కలెక్టర్ అశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం పట్టణంలోని ఈద్‌గాం, శివాజీ చౌక్‌లోని కూడళ్లు, డ్రైనే జీలను పరిశీలించారు. అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. పారిశుధ్య కార్యక్రమాలు నిరం తరం చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ రాజు, సిబ్బం దికి సూచించారు. వంద శాతం ఆస్తి పన్ను వసూలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ రాజు ఉన్నారు.

ట్యాంకర్ ద్వారా నీరు సరఫరా

పెంబి, ఏప్రిల్ 16: మారుమూల గిరిజన గ్రామమైన చాకిరేవు గ్రామంలో ఒక్క చేతి పంపు అడుగంటి పోవడంతో గ్రామంలో నీటి ఎద్దడిని నివారించాలని స్థానిక ప్రజలు ఈ నెల 15న చేతిపంపు వద్ద నిరన తెలిపారు. నమస్తే తెలంగాణలో ఈ నెల 16న ''తాగు నీటి ఎద్దడిని నివారించండి'' కథనం ప్రచు రితం కాగా అధికారులు స్పందించి మంగళ వారం చాకిరేవు గ్రామాన్ని సందర్శించారు. ట్యాంకర్ ద్వారా నీటిని అందించారు. గ్రామంలో మరోకచోట బోరు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరినట్లు ఎంపీవో చిక్యాల రత్నాకర్ రావు తెలిపారు. కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి గ్రామంలో మరోక బోరు వేయడానికి కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేం దర్ తదితరులు ఉన్నారు.

ట్యాంకర్ ద్వారా నీటిని అందిస్తున్న అధికారులు

కేటీఆర్‌కు జ్ఞాపిక అందజేత

భైంసా, ఏప్రిల్ 16 : ఆదిలాబాద్ నిర్వహించిన పార్లమెంట్ నియోజకవర్గం పోలింగ్ బూత్ స్థాయి సమావేశానికి మంగళవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్ హాజరు కావడంతో ఆయనకు ముథోల్ నియోజకవర్గ పార్ల మెంట్ సమన్వయ కమిటీ సభ్యులు రమాదేవి, లోలం శ్యాంసుందర్, విలాస్ గాదేవార్, డా. కిరణ్ కొమ్రేవార్ సరస్వతి మాత చిత్రపటాన్ని అందజేశారు.

జ్ఞాపికను అందజేస్తున్న ముథోల్ బీఆర్ఎస్ నాయకులు